ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమవారం 2 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 2 PM

# కామారెడ్డిలో దారుణం

**చెత్తకుప్పలో మృతదేహం..**
**ముక్కలు చేసి సంచిలో పెట్టి..**



**కామారెడ్డి, ప్రజాస్వరం**

కామారెడ్డిలో దారుణం చోటుచేసుకుంది. పట్టణంలోని ఓ ప్రార్థనా మందిరం సమీపంలో ఉన్న చెత్తకుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ముక్కలు చేసి సంచిలో పెట్టి పడేశారు. కాళ్లు, మొండెం అందులో ఉన్నాయి. కనిపించని తల, చేతుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. దుండగులు ఎక్కడో హత్య చేసి మృతదేహం సగభాగాన్ని ఇక్కడ పడేసినట్లు అనుమానిస్తున్నారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో త్వరలో ఛార్జ్‌షీట్?



**ఇప్పటికే మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ విచారణ**

**త్వరలో కవిత దంపతులను విచారించే చాన్స్**

**హైదరాబాద్, ప్రజాస్వరం**

ఫోన్ ట్యాపింగ్ కేసులో త్వరలో ఛార్జ్‌షీట్ నమోదు కానుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఇప్పటికే దూకుడు పెంచింది. నిన్న మాజీ సీఎం కేసీఆర్‌ను నాలుగున్నర గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావుల విచారణ పూర్తయ్యింది. త్వరలో జాగృతి అధ్యక్షురాలు కవిత దంపతులను సైతం సిట్ విచారించే అవకాశం ఉన్నట్లు సమాచారం. సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా ఛార్జ్‌షీట్ దాఖలు చేసే ఛాన్స్ ఉంది. ఛార్జ్‌షీట్‌లో ఎవరెవరి పేర్లు ఉంటాయన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## సిట్ విచారణకు పిలిస్తే వెళ్తాను: కవిత

**హైదరాబాద్, ప్రజాస్వరం**




సిట్ విచారణకు పిలస్తే వెళ్తాను అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసు లో రెండేళ్లవుతున్నా సిట్ విచారణ ముగింపునకు రావడం లేదని అన్నారు. విచారణ త్వరగా ముగిసి దోషులకు శిక్ష పడేలా చూడాలని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. సిట్ విచారణలో ఏం జరిగిందో మాజీ సీఎం కేసీఆర్ చెప్తారని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ''సిట్ విచారణను తప్పుపడుతూ కేటీఆర్ మాట్లాడటం సరికాదు. చట్టాలను అందరూ గౌరవించాలి.. సహకరించాలి. గుంట నక్కలతో కలిసి కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. నాతో పాటు నా భర్త ఫోన్లు ట్యాప్ చేశారనే అను మానాలున్నాయి. సిట్ అధికారులు విచారణకు పిలిస్తే వెళ్లి సహక రిస్తాను'' అని కవిత అన్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై కేసు

**హైదరాబాద్, ప్రజాస్వరం**



తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో ఎర్రబెల్లి సహా మరో 33 మందిపై కేసు నమోదు అయ్యింది. బీఎన్ఎస్ 189(2), 223, 126(2), 132, ఆర్/డబ్ల్యూ 190 కింద కేసులు నమోదయ్యాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘన, పోలీసుల విధులకు ఆటంకం కలిగించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసీఆర్‌కు సిట్ నోటీసుల నేపథ్యంలో నిన్న ఖమ్మం-వరంగల్ హైవేపై బీఆర్ఎస్ నిరసన తెలిపారు. సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్గం చేసే క్రమంలో పోలీసులతో వాగ్వాదం జరిగింది.



# ఇరాన్‌లో భూకంపం

**ఇరాన్, ప్రజాస్వరం**

ఇరాన్లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైన భూకంప తీవ్రత నమోదైంది. భూకంపం కారణంగా ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని ప్రాథమిక సమాచారం. మెహర్, బిద్దన్ అఖండ్ ప్రాంతాలలోని భవనాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని అధికారులు వెల్లడించారు. దీంతో పాటు ఖతార్, యూఏఈలోనూ స్వల్ప భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి.

## జమ్మూకశ్మీర్లోనూ..

**జమ్మూకశ్మీర్, ప్రజాస్వరం**

జమ్మూకశ్మీర్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంపం తీవ్రత 4.8గా నమోదైంది. ఉదయం 5:35 గంటలకు భూమి కంపించింది. బుడ్గామ్ జిల్లాలో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. భూకంపం వల్ల ఇప్పటివరకు ఏలాంటి నష్టం జరగలేదని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ ప్రాథమిక సమాచారం .

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు

**హైదరాబాద్, ప్రజాస్వరం**



బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మానవ హక్కుల సంఘంలో టీఎంఆర్ఈఐఎస్ వైస్ చైర్మన్ ఫహీం ఖురేషి ఫిర్యాదు చేశారు. ఓ పోలీస్ అధికారిని మతం పేరుతొ దూషించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మైనారిటీలపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం అయిందని ఫహీం అన్నారు. 24 గంటల్లో పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# అమెరికా నుంచి హైదరాబాద్‌కు రేవంత్‌రెడ్డి

**తెల్లవారుజాము 2.50 గంటలకు రాక**

**ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్, ఇతర నేతలు**



**హైదరాబాద్, ప్రజాస్వరం**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు చేరుకున్నారు. తెల్లవారుజాము 2.50 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఆయన ల్యాండ్ అయ్యారు. ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తో పాటు పలువురు నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలమాల వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరిగిన వరల్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో రేవంత్ పాల్గొన్న సంగతి తెలిసిందే 20 దేశాల నుంచి వచ్చిన 60 మంది విద్యార్థులతో కలిసి ఆయన ఈ కోర్సును పూర్తి చేశారు. అమెరికాలో కోర్సును పూర్తి చేసుకున్న తర్వాత ఆయన హైదరాబాద్ కు తిరిగి వచ్చారు

# పాక్ దళాలపై ఆత్మాహుతి దాడి

## 50 మంది మృతి

**ఉగ్రవాద ఏరివేత చర్యలు.. ఇప్పటివరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టిన దళాలు**

ఇస్లామాబాద్, ప్రజాస్వరం

పాక్ దళాలపై దాడి చేసింది తమ విభాగానికి చెందిన ఇద్దరు మహిళా ఆత్మాహుతి బాంబర్లేనని బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ప్రకటన వెలువ రించింది. వీరిలో 24 ఏళ్ల ఆసిఫా మెంగల్ అనే యువతి చేసిన దాడిలో పాక్ సిబ్బంది సహా 50 మంది మృతి చెందినట్లు తెలిపింది. మరో ఆత్మాహుతి బాంబర్ దాడిలోనూ అనేకమంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. బలోచిస్తాన్ అంతటా భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకొని 'హీరోఫ్' పేరుతో రెండో దశ ఆపరేషన్‌ను ప్రారం భించనున్నట్లు బలోచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ ఆదివారం పేర్కొంది. పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో ఉన్న 12 వేర్వేరు ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతోన్న దాడులకు బాధ్యత వహించింది. ఈ విషయంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. ఆత్మాహుతి దాడుల్లో ఇద్దరు మహిళా నేరసులు పాల్గొన్నట్లు గుర్తించామన్నారు. ఈ దాడులపై బలోచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగతీ స్పందించారు. పాకిస్థాన్



భద్రతా దళాలు 40 గంటలుగా ఉగ్రవాద ఏరివేత చర్యల్లో భాగంగా ఇప్పటి వరకు 140 మందికి పైగా వేర్పాటువాదులను మట్టుబెట్టాయని వెల్లడించారు.

# బీఫామ్ రాలేదని కాంగ్రెస్ నేత ఆత్మహత్యాయత్నం

**నల్గొండ, ప్రజాస్వరం**

నలొండలోని 20వ వార్డు కాంగ్రెస్ నేత కోటి శివ ఆత్మహత్యాయత్నం యత్నించాడు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు బీఫామ్ రాలేదన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో తనకు టికెట్ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ తనకు అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశాడు.

